




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 26 జూలై 2025
పేజీలు : 10


# బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

అధికార పార్టీ అంతర్గత కుర్చీల కొట్లాట కుమ్ములాటలు బిజెపికి ఆయుధం

ప్రతి ఒక్క స్థానానికి పోటీలో బిజెపి అభ్యర్థులు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్

# స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయ దుందుభి మోగిస్తుంది

# పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి, మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల సందర్శించారు. గ్రామానికి చెందిన సయ్యద్ గూడ్సా అనే వ్యక్తి విద్యార్థులకు అందరికీ ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ చేసేందుకు ముందుకు రాగా ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరై, వాటిని పంపిణీ చేసి దాతను అభినందించారు.






# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

జడ్చర్ల మున్సిపాలిటీ లో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు పరిశీలించిన కలెక్టర్

డెంగ్యూ,మలేరియా, విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జడ్చర్ల పట్టణం లోనీ 3 వార్డ్ గౌరీ శంకర్ కాలనీ,14 వ వార్డ్ నాగర్ కర్నూల్ రోడ్డు, 6 వ వార్డులలో పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు మున్సిపల్ సిబ్బంది డ్రై డే కార్యక్రమాలు కలెక్టర్ స్థానిక ప్రజలను, మున్సిపల్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.

# విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి





-డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : జులై 25 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక విద్యా దశలోనే బలమైన బోధన జరిగితే,విద్యార్థులు ఉన్నత స్థాయిలో సైతం విజయం సాధించగలిగి వారు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని, ఉపాధ్యాయులు భోధనపద్ధతుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని జిల్ల విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు.శుక్రవారం చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఇస్తున్న శిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100% కృషి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో సమర్థవంతమైన బోధనా పద్ధతులను అవలంబించి,తరగతి స్థాయిల వారిగా విద్యార్థుల అవసరాలు, ఆసక్తులను గుర్తించి,ప్రతిభకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని,నూతన పద్ధతుల ద్వారా బోధనను ఆకర్షణీయంగా చేయాలన్నారు.విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచే బోధనశైలి అవలంబించాలని కోరారు.సిరసనగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీకి చేసి విద్యార్థుల సామర్థ్యాలనుపరిశీలించి విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. అనంతరం చారకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిసరాలను డిఇఓ పరిశీలించి రుచికరమైన భోజనాన్ని ఆరోజు వారి మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని పరిశుభ్రమైన వాతావరణం లో భోజనం వండాలని సూచించారు.పదో తరగతి గదిలో విద్యార్థులతో డిఇఓ మాట్లాడారు.పదో తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీక్షలకు సమాయత్తం చేయటంతో మంచి ఫలితాలు సాధించవచ్చుని సూచించారు.తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి విద్యార్థి అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం చేయాలని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.డీఈవో వెంట మండల విద్యాధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు ఉన్నారు.

## పంటల వివరాల నమోదులో 'సర్ డాటా' వినియోగానికి యూనివర్సిటీ ప్రతిపాదన

### ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేసేందుకు ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజా&జనం మరియు ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజా&జనాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు.ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు బఎనిబిస్త్రవబితిఇ జీజూవతీబిబీతీవ టజీబిజీ ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను మరియు ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు. అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు , 420 హామీలతో ప్రజలను మోసం చేసింది

**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని, ఆహామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని , నేడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతుందని, ప్రజలను మళ్లీ మోసం చేయడానికి కొత్త రాజకీయ డ్రామాలుమొదలు పెట్టిందని ,బిజెపి జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ అన్నారు బిజెపి కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. పథకాల అమలు కోసం దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అరకోర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ అరకోర చేసిందని, పింఛన్లు అందించడం లేదని, నిరుద్యోగ భృతిని అటకెక్కించిందని , ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చెప్పిన లెక్కలేనన్ని హామీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికీ అర్థమైందని , మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసానికి ప్రతిఫలం లభించిందని , అందుకే లోగోడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలు పెట్టిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంతో రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. 10% రిజర్వేషన్లు ముస్లింలకు వర్తించే విధంగా బీసీ రిజర్వేషన్ ను చేపట్టిందన్నారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన , ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం లభిస్తుందన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి నాయకులు జవ్వాజీ రమేష్ కడార్ల రతన్ కుమార్ వేముల అనిల్ కుమార్ కోమటిరెడ్డి అంజన్ కుమార్ సోమినేని కరుణాకర్ గుడిసెల రంజిత్ పోర్తి అనిల్ వివిధ మోర్చాలఅధ్యక్షులు,నాయకులు,శక్తి కేంద్రం ఇంఛార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రధానం

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (ప్రజా జ్యోతి):** వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రధానమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని రామంతపూర్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పై సిబ్బంది ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ఎంతో ప్రధానమని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు సూచించారు. ఇండ్ల పరిసరాల్లో నిల్వనీరు, పాత టైర్లు, మరి ఏమైనా పాత వస్తువులు ఉంటే వాటిని తీసివేయాలని అలాంటి వాటివల్ల దోమలు పెరిగి సీజనల్ వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. మురుగు కాలువలు పారే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా ప్రజలకు పరిశుభ్రత గురించి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఓ చిన్నారి డెంగ్యూ బారిన పడగా వారి ఇంటికి వెళ్లి పరిస్థితి ఎలా ఉందని తెలుసుకున్నారు. పాప ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన రిపోర్టులను చూశారు. ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు



తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి రామంతపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తిరిగి పరిశీలించారు. లబ్ధిదారులు నిర్మాణ ప్రక్రియ దశలవారీగా పూర్తి చేసిన వెంటనే ఫోటోలు అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. పేమెంట్లలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరైతే గ్రౌండింగ్ ప్రారంభించలేదో వారు వెంటనే నిర్మాణం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రాజెక్టు ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి విఠోభా, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు క్రియాశీలకంగా వ్యవహరించాలి



జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**కల్వకుర్తి, జూలై 25 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక విద్యా దశలోనే బలమైన బోధన జరిగితే, విద్యార్థులు ఉన్నత స్థాయిలో సైతం విజయం సాధించగలుగుతారని అంతేకాకుండా, వారు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని, ఉపాధ్యాయులు తమ భోజనం పద్ధతుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి డిఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఇస్తున్న శిక్షణ తరగతులను డిఇఓ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100 కృషి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో సమర్థవంతమైన బోధనా పద్ధతులను అవలంబించి, తరగతి, స్థాయిల వారిగా విద్యార్థుల అవసరాలు, ఆసక్తులను గుర్తించి, ప్రతిభకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని నూతన పద్ధతుల ద్వారా బోధనను ఆకర్షణీయంగా చేయాలని సూచించారు. ఉత్సాహవంతమైన వాతావరణం, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచే బోధన శైలి అవలంబించాలని కోరారు. అంతకుముందు సిరసనగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీకి చేసి విద్యార్థుల సామర్థ్యాలనుపరిశీలించారు. విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను డిఈవో ఆదేశించారు. అనంతరం చారకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిసరాలను డిఇఓ పరిశీలించారు. రుచికరమైన భోజనాన్ని ఆరోజు వారి మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని పరిశుభ్రమైన వాతావరణం లో భోజనం వండాలని సూచించారు.పదో తరగతి గదిలో విద్యార్థులతో డిఇఓ మాట్లాడారు.పదో తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీక్షలకు సమాయత్తం చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి విద్యార్థి అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం చేయాలని డిఈఓ రమేష్ కుమార్ తెలిపారు.డీఈవో వెంట మండల విద్యాధికారి,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు ఉన్నారు.

## ఐజా కి నూతన మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలి

వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డి తో సంపత్ కుమార్ ప్రత్యేక సమావేశం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 25:** అలంపూర్ నియోజకవర్గం ఐజా మున్సిపాల్ కి నూతన మర్కెట్ యార్డ్ నియమించాలని శుక్రవారం తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ కోదండరెడ్డిని కలిసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసీసీ కార్యదర్శి ఎస్ ఎ,సంపత్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి వారు మాట్లాడుతూ అలంపూర్ వర్గంలో రైతులు అత్యధికంగా ఉండటం వల్ల అలంపూర్ మార్కెట్ యార్డు సరిపోవడం లేదు అని ఐజ కి కొత్తగా మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని కొత్తగా వచ్చిన నిబంధనలకు అనుకూలంగా నివేదిక ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. కోదండరెడ్డి అనుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అలంపూర్ నియోజకవర్గ ఐజ ప్రాంత రైతులకు నూతన మార్కెట్ కమిటీని అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఐజ మండల ఇతర మండలాల రైతులు ఇకపైన ఆంధ్రప్రదేశ్ లో నీ కర్నూలుకు ఎమ్మిగనూరుకు కర్ణాటకలోని రాయచూరుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి పంటను ఐజ మార్కెట్ లో నే అమ్ముకునే విధంగా చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి,గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులుగా సూరంపల్లి గోపాల్ చారి ఏకగ్రీవంగా ఎన్నిక



**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (ప్రజా జ్యోతి):** జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గా పెద్దమందడి మండలం సీనియర్ జర్నలిస్ట్ సూరంపల్లి గోపాల్ చారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. గోపాల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు జిల్లా, రాష్ట్ర యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, సమస్యలపై తన వంతు కృషి చేస్తానని అన్నారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ భవనాలు, ఇండ్ల స్థలాలు, వంటి సమస్యలపై కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు కీలక వారధులని, జర్నలిస్టులు సమాజానికి సమాచారం అందించే ముఖ్యమైన వృత్తిలో ఉన్న వారి బాధ్యతలు బలమైన వాస్తవం, నైతికత ప్రజల సంక్షేమం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఒక జర్నలిస్ట్ గా పని చేయడం అనేది కేవలం వార్తలు రాయడం మాత్రమే కాకుండా సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తివంతమైన సాధనంగా మారాలనీ పేర్కొన్నారు.

# పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు



- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి, మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల సందర్శించారు. గ్రామానికి చెందిన సయ్యద్ గూడ్సా అనే వ్యక్తి విద్యార్థులకు అందరికీ ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ చేసేందుకు ముందుకు రాగా ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరై, వాటిని పంపిణీ చేసి దాతను అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవడంతో మహేష్ అనే స్థానిక యువకుడు వ్యాయామ శిక్షణ ఇస్తుండడంతో అతన్ని కూడా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు పాఠశాలలో గొప్ప సదుపాయాలు ఉన్నాయని, పాఠశాల చాలా బాగుందని అభినందించారు. దాతలు సహకారంతో పాఠశాల అభివృద్ధి చేశారు కాబట్టి విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ఫలితాలు తెచ్చుకొని గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి చెప్పి, మెలకువలు నేర్చుకొని పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని ఈ విధంగా అభివృద్ధి చేశారు కనుక ఈ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని అందించేందుకు ముందుకు వచ్చిన దాత గూడ్సా ను కలెక్టర్ అభినందించారు. పాఠశాలలో ఈ సంవత్సరం 100% విద్యార్థులు పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా వెనుకబడిన విద్యార్థులు ఉంటే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి సామర్థ్యాలను పెంపొందింప చేయాలన్నారు. విద్యార్థులు గణితంలో మెలుకువలు నేర్చుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారికి గణితంలో పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. అంతకుముందు, పాఠశాలలో కంప్యూటర్ ఆధారంగా విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ గ్రామానికి చెందిన గుడ్సా, మహేష్ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థులు కూడా దాతలు చేస్తున్న సహకారాన్ని గుర్తుపెట్టుకొని భవిష్యత్తులో తాము కూడా ఇతరులకు సహాయం చేయవలసిన సమయం వచ్చినప్పుడు తప్పనిసరిగా ముందుండాలని చెప్పారు. పాఠశాల ఆవరణలో మంచి మొక్కలు నాటి పరిశుభ్ర వాతావరణన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను వింటూనే, వ్యక్తిగత పరిశుభ్రతను కూడా అలవర్చుకోవాలని గుర్తు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల పరిశుభ్రతను కూడా కాపాడుకోవాలన్నారు. విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేసిన దాతను ఎస్పీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మోహన్, ఎంపిడివో, ఇతర ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 3వ మహా సభల వాల్ పోస్టర్స్ విడుదల




**కల్వకుర్తి, జూలై 25 (ప్రజా జ్యోతి)** కల్వకుర్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయం లో శుక్రవారం మధ్యాహ్నం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ సిపిఐ రాష్ట్ర నాయకులు నాయకులు వార్ల వెంకటయ్య కౌకుంట్ల కేశవులు గౌడ్ సిపిఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 1, 2వ తేదిలో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలోనిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 1న హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతున్నారని అన్నారు. ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శుభం ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుంది. నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సిపిఐ కామ్రేడ్స్ తరలివచ్చి ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొమ్ము భరత్ డాక్టర్ శ్రీనివాసులు సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ




**నర్వజుల 24.** ( ప్రజాజ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానలో శుక్రవారం ఉదయం స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే,,డిసిసిబి చైర్మన్ కే వీరారెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు, ఈ సందర్భంగా ఆయన తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, దంతరపల్లి కృష్ణారెడ్డి, శరణప్ప, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, గడ్డం నరసింహ, వెంకటేశ్వర్ రెడ్డి, ఆటో అయ్యప్ప రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**నర్వజుల 24.** ( ప్రజాజ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానలో శుక్రవారం ఉదయం స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే,,డిసిసిబి చైర్మన్ కే వీరారెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు, ఈ సందర్భంగా ఆయన తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, దంతరపల్లి కృష్ణారెడ్డి, శరణప్ప, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, గడ్డం నరసింహ, వెంకటేశ్వర్ రెడ్డి, ఆటో అయ్యప్ప రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీశైలం జలాషయానికి పెరుగుతున్న వరద



నాగర్ కర్నూల్ : జూలై 25 ప్రజా జ్యోతి ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఇన్ ఫ్లో 1,49, 526 క్యూ సెక్కులు ఉంది. జూరాల నుండి 1,10,421, క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 39, 105 క్యూ సెక్కుల వరద వస్తుంది. అవుట్ ఫ్లో రెండు గేట్లు, కుడి ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా 1,20,773 ఉంది. ప్రస్తుత జలాషయం నీటిమట్టం 882.80 అడుగులు కాగా నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలుగా ఉంది.

# ఈ నెల 27న గ్రామ పరిపాలన అధికారుల, సర్వేయర్ల పరీక్ష

- పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు
- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో జూలై 27న జరిగే గ్రామ పరిపాలన అధికారులు, సర్వేయర్ల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. వనపర్తి జిల్లా నుండి 49 మంది వి.ఆర్. ఒ లు, వి.ఆర్. ఎ లు, 112 మంది సర్వేయర్ లు జులై 27న జరిగే పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వనపర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఎంపిక చేశారు. వి.ఆర్. ఒ లు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహిస్తారు. అదే సర్వేయర్లకు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు తిరిగి 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని నిరంతర విద్యుత్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావడానికి వీలులేదని సూచించారు. అభ్యర్థులు ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి లేదని తెలియజేశారు. టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలకు ఏ విధమైన నియమ నిబంధనలు ఉంటాయో అవే నిబంధన ప్రకారం వీఆర్వో, సర్వేయర్ లకు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ద్వారా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాసులు, ఎ.డి. సర్వే బాలకృష్ణ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, డి. సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- అధికార పార్టీ అంతర్గత కుర్చీల కొట్లాట కుమ్ములాటలు బిజెపికి ఆయుధం
- ప్రతి ఒక్క స్థానానికి పోటీలో బిజెపి అభ్యర్థులు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్



**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (ప్రజా జ్యోతి):** అధికార పార్టీ అంతర్గత కుర్చీల కొట్లాట కుమ్ములాటలు బిజెపికి ఆయుధంగా మారనున్నాయని, ప్రతి ఒక్క స్థానానికి పోటీలో బిజెపి అభ్యర్థులు ఉంటారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ లు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేటు బ్యాంకిట్ హాల్లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి%c%జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఈ నెల27న వనపర్తి జిల్లా పర్యటనకు రానున్నారని వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంట దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకనున్నారని అన్నారు. మర్రికుంట నుండి జిల్లా కేంద్రంలోకి దాదాపు 1000 ద్విచక్ర వాహనాల ర్యాలీతో నగర వీధుల గుండా పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నారని అనంతరం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో 3000 మంది కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతానికై ప్రతి మండలానికి ఒక ముఖ్య నాయకుడు బాధ్యత తీసుకొని 9 మండలాలలో సన్నాహక సమావేశాలు జరిపామని గత స్థానిక ఎన్నికల్లో 50% పోటీ చేసే అవకాశం ఉండేదని కానీ ఇప్పుడు ప్రతి ఎంపీటీసీ/ జడ్పిటిసి స్థానానికి ముగ్గురు నలుగురు పోటీ పోటీపడే అభ్యర్థుల జాబితా జిల్లా పార్టీకి అందిందని పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్క స్థానానికి బిజెపి పోటీలో ఉంటుందని టిఆర్ఎస్ లేదా ఏ పార్టీతో కూడా లోపాయకారి ఒప్పందం పెట్టుకునే దుస్థితి బిజెపికి లేదని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత నెలకొందని రైతు భరోసా ద్వారా వ్యతిరేకతను అధిగమించాలని చూసినా సాధ్యం కాలేదని వడ్లకు ఇస్తానన్న బోనస్ గత పంటకిచ్చి ఈ పంటకు ఎగొట్టారని మహిళలకు 2500/- ఇవ్వలేదని నిరుద్యోగ భృతి పంగనామం పెట్టారని పెన్షన్ 4000/- చేస్తానని మాట తప్పారని ఆరోపించారు. ఏ గ్రామంలో సంపూర్ణ రుణమాఫీ కాలేదని కౌలు రైతులు రైతు కూలీలకు రైతు భరోసా జాడలేదని ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎన్నికలు వస్తున్నాయని హడావిడిగా ముగ్గు పోస్తున్నారని ఎక్కడ కూడా క్లారిటీ లేదని ప్రభుత్వానికి అధికారుల మధ్య సమన్వయ లోపంతో చాలామంది ప్రజలు తమ ఇళ్లను కూల్చి వేసుకున్నారని తీరా ముగ్గు పోసే సమయానికి జాగ తక్కువ ఉందని ఇళ్లను ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అదేవిధంగా పెరిగిన ధరలతో ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం చేయలేరని ఇల్లు పూర్తి కాకుండా ప్రజలు అప్పుల పాలు కానున్నారని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలన చూసిన ప్రజలు కుటుంబ పాలన అవినీతి పెరిగిపోవడంతో టిఆర్ఎస్ ను ఓడించారని ప్రస్తుతం కూడా కవిత లిక్కర్ దందా పార్టీ వ్యతిరేక వ్యవహారం, కేసీఆర్ బయటికి రాకపోవడం కాళేశ్వరం అవినీతిలో అధికారుల సోదాల్లో కోట్లాది డబ్బులు నగలు బంగారం ఆస్తులు దొరకడం ఫోన్ టాపింగ్ కాళేశ్వరం కుంగిపోవడం తదితర వ్యవహారాలతో టిఆర్ఎస్ మళ్లీ గెలిచే అవకాశం లేదని విమర్శించారు. గత ఎన్నికల్లో వనపర్తిలో ఓడిపోయిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీద వ్యతిరేకత ఒక్క శాతం కూడా తగ్గలేదని కాంగ్రెస్ పార్టీలో మేఘా రెడ్డి, చిన్నారెడ్డి లు గ్రూపు అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలం చెందారని వనపర్తి ప్రజలు వద్దనుకున్న నిరంజన్ రెడ్డి, చిన్నారెడ్డి మేఘా రెడ్డి వర్గ విభేదాలు అంతర్గత కొమ్ములాటలు బిజెపి కి ఆయుధంగా మారనున్నాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని వెనక్కి నెట్టి బిజెపి గెలువనుందని ధీమా వ్యక్తం చేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో ఘనంగా ఎర్ర సత్యం జన్మదిన వేడుకలు



**ధన్వాడ జూలై 27 (ప్రజా జ్యోతి):** ధన్వాడ లో ఎర్ర సత్యం జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన ధన్వాడలో ముదిరాజ్ ముద్దుబిడ్డ 'దివంగత నేత'మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ముదిరాజుల సమక్షంలో ధన్వాడ బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి కేకు పండ్లను ప్రజలకు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఎర్ర సత్యం అన్న ముదిరాజ్ కులం లో పుట్టడం గర్వంగా ఉందని.ఆయన ప్రజలకు ఎన్నో సేవలు చేసాడని ఆయన గొప్ప మన్ననున్న నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్ నీరటి రామచంద్రయ్య,చీర్ల సుధాకర్ రెడ్డి,పి వెంకటేష్, రామాంజనేయులు, శివరాములు,రైమన్ ఖాన్, జి నర్సింలు,టి.బాలస్వామి, భాస్కర్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# పురవీధుల్లో వీధి కుక్కలు.. భయాందోళనలో ప్రజలు..!

- వీధి కుక్కలను బంధించి తరలించిన మున్సిపల్ అధికారులు
- మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వజ్రాల రమేష్



**వనపర్తి టౌన్, జూలై 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి మున్సిపాలిటీలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. మున్సిపాలిటీలోని పలు కాలనీలలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి చేస్తున్నారు. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వెళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీలో గతంలో చిన్నారులు కుక్కల భారీన పడి చర్యలు తీసుకోలేదనే విమర్శలు అక్కడక్కడ వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వార్డులో ప్రజా సేవకుడు వజ్రాల రమేష్ వీధి కుక్కలపై సమాచారాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి వెళ్లడం జరిగింది. అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ శుక్రవారం కాలనీలో ఉండే వీధి కుక్కలను బంధించి తరలించడం జరిగింది. సమాచారం అందిన వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులకు వజ్రాల రమేష్, కాలనీ వాసులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెక్కుల అందజేత





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై25:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రైతులకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జీ కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన 36 మంది రైతులకు నష్ట పరిహారం చెక్కులను స్థానిక ఆర్డీఓ రామచంద్రనాయక్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో నష్టపరిహారం అందించలేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట - కొడంగల్ నష్టపరిహారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు ఇస్తున్న పరిహారాన్ని ఇంకా కొంత పెంచి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్న విస్తానని, సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం పెంచేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని పథకం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని ముఖ్యంగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఆర్డీఓ రామచంద్రనాయక్ మాట్లాడుతూ... నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు, ఇతర ఆస్తులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూములు అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా శుక్రవారం భూములు కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన 21 మంది రైతులకు 59.99 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను, అలాగే నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన 15 మంది రైతులకు రూ.52.15 లక్షల చెక్కులను శివకుమార్ రెడ్డి, ఆర్డీఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ కార్యాలయ ఏ.వో. అనిల్ కుమార్, తహసీల్దార్లు తిరుపతయ్య, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, డీటీ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఆర్టీసీ బస్సులను ఆపాలని రాస్తారోకో



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి):** క్రిష్ణ మండలం కున్సీ నుండి కర్నాటక్ కు వేళ్ళే కర్నాటక రాయచూరు, యాదగిరి రహదారిపై శుక్రవారం అఖిలపక్ష నాయకుల అధ్వర్యంలో కర్ణాటక ఆర్టీసీ బస్సులను ఆపాలని రాస్తారోకో చేశారు. ఎప్పుడూ రద్దీగా ఉండే రోడ్డుపై ఇరువైపులా పెద్ద మొత్తంలో వాహనాలు నిలిచిపోగా ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. దర్నాలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణ మండలం కున్సీ స్టేజి గ్రామం గుండా రాయచూరు,యాదగిరికి. గుల్బర్గా. గుర్మిట్కల్ కు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి కున్సీ,అలంపల్లి, కోత్తపల్లి,చేగుంట గ్రామాల నుండి నిత్యం వాణిజ్య, వ్యాపార, విద్య, ఆరోగ్య అవసరాల నిమిత్యం రాయచూరు, యాదగిరి, శక్తి నగర్, గుల్బర్గా తదితర పట్టణాలకు వందలాది మంది రాకపోకలు చేస్తుంటారన్న విషయాన్ని కర్నాటక రాయచూరు, యాదగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ ల దృష్టికి అఖిల పక్షం నాయకులం తీసుకెళ్లిన స్పందించకపోవడంతో ధర్నా చేపట్టామన్నారు. నిరసనతో అధికారులు చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి రోడ్డును స్తాంబింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అఖిల పక్షం నాయకులు మాజీ ఎంపీపీ లింగప్ప, మాజీ సర్పంచ్ ధర్మరాయ,మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, శరణప్ప గౌడ, ఖందొడ్డి నారాయణ, మల్లనగౌడ్, మహదేవ్,చందు, సాయిబాన్న, బలేం కిష్టప్ప, శామ్ గౌడ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటే బిజెపి, బి ఆర్ ఎస్ కు పుట్టగతులు ఉండవు

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్



**మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వెనకబడిన కులాల వారిని స్థానికంగా రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వస్తున్న బీసీ రిజర్వేషన్లను ఈ రాష్ట్రంలో అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి బి ఆర్ ఎస్ కు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎనకబడిన కులాల కోసం చేపడుతున్న కార్యక్రమాలు దేశంలో చర్చా జరుగుతుందన్నారు. కుల గణనను సమగ్రంగా సర్వే చేసి అధ్యయనం చేసిన తర్వాత బీసీ కులాలకు 42% స్థానిక సంస్థలు ,ఉపాధి, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు తీసుకువచ్చేందుకు పార్టీ తరపున అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పార్టీ ఈ రాష్ట్రంలో అసెంబ్లీలో ఒక మాట బయట ఒక మాట మాట్లాడుతూ ప్రజలలో గందరగోళం సృష్టిస్తుందని ఆరోపించారు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. వారికి బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. 1970 నుంచి ముస్లిం రిజర్వేషన్లు ఉన్నాయని రాజశేఖరరెడ్డి పాలనలో బీసీ కమిషన్ ద్వారా సమగ్ర సర్వే చేశామని ముస్లింలలో ఎస్సీ కులాల కన్నా వెనుకబడిన వారు ఉన్నారని తేలింది అన్నారు. గుజరాత్లో ముస్లింల వెనుకబడిన 70 కులాలకు బీసీల్లో చేర్చిన మోడీ నేడు దేశాన్ని పాలించినంత మాత్రాన ఎందుకు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని వారు ప్రశ్నించారు. సంచార కమిటీ రిపోర్టులు అత్యధికంగా పేదరికం ఉన్నది ముస్లింలేనని వాళ్ళ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, పార్టీ సీనియర్ నాయకులు సత్తూరు చంద్రశేఖర్ గౌడ్ ,రాములు యాదవ్, బాలస్వామి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఆవేద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జూలై 25 ప్రజా జ్యోతి** ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునిసిపాలిటీ పరిధిలోని 10 మరియు 24 వార్డులలో వర్షపునీరు ఇంటలోకి చేరుకొని తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి మాజీ కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్ తోపాటు 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ తీసుకురావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి,సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఇలా నెలకొని ఉంటే ఎలా అని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీరు కాలనీలలోకి ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అండర్ డ్రైనేజీ సిస్టం అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని మునిసిపల్ అధికారులకు సూచించారు. కాలనీలలో ప్రజలు ఇటీవల కురిసిన వర్షాలకు ఎదుర్కొన్న ఇబ్బందులను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురావడంతో వెంటనే కాలనీలలోని సమస్యలను పరిష్కరించాలన్నారు.

# మహిళా కానిస్టేబుల్ కు సీమంతం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి):** పోలీస్ స్టేషన్ అంటే కర్కశం,కాటిన్యం పోలీసులను యమభటులా ప్రజలు చూస్తుంటారు. కానీ దానికి భిన్నంగా ప్రేమ ఆప్యాయతో చైతన్య అనే మహిళా కానిస్టేబుల్ ఏడు నెలల గర్భిణికి కాన్పుకు వెళ్తున్న సందర్భంగా ఆమెకు సీఐ, ఎస్సై లతో పాటు తోటి పోలీస్ కానిస్టేబుల్స్ సీమంతం చేసి సాధారంగా ఇంటికి పంపిన సంఘటన మక్తల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే:- నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చైతన్య అనే మహిళ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణి డెలివరీకి సెలవులపై ఇంటికి వెళుతున్న సందర్భంగా ఆమెకు పోలీసు స్టేషన్ లో సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి,రేవతి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళా సత్కరించారు. అనంతరం సిబ్బందితోపాటు ఉన్నత అధికారులు ఆ మహిళా కానిస్టేబుల్ కు ధైర్యం చెప్పారు. పోలీసులు విధి నిర్వహణలో బిజీగా కేసులతో హడావిడిగా ఉండే పోలీసు స్టేషన్ లో తాను పని చేసే పోలీసు స్టేషన్ లోనే తనకు ఉన్నతాధికారుల



సమక్షంలో ఘనంగా సన్మానించ డంతో ఆమహిళ కానిస్టేబుల్ ఆనంద బాష్పాలు రాల్చింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్, జిపిఎఫ్ అదాలత్‌లతో పెండింగ్ పెన్షన్

# జి.పి.ఫ్ కేసుల సత్వర పరిష్కారం

ప్రిన్సిపల్ , అకౌంటెంట్ జనరల్,

కలెక్టర్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో

పెన్షన్,జి.పి.ఫ్ అదాలత్,

పెన్షన్,జి.పి.ఎఫ్,అకౌంట్ సంబంధిత సమస్యలపై వర్క్ షాప్ నిర్వహణ

పదవి విరమణ పొందనున్న ఉద్యోగులకు సకాలంలో పెన్షన్ పేమెంట్ ఆర్డర్ అందించేందుకు చర్యలు

పెన్షన్ పేమెంట్ ఆర్డర్, జిపిఎఫ్ ఫైనల్ ప్రోసెడింగ్స్ పంపిణీ

ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, తెలంగాణ చందా పండిత్

**మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న పెన్షన్, జిపిఎఫ్ ఫైనల్ విత్ డ్రాయల్ కేసుల సత్వర పరిష్కారానికి పెన్షన్ ఆదాలత్ నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తెలంగాణ చందా పండిత్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నాగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ ), కలెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్, జి .పి.ఫ్ అదాలత్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్లు, జిపిఎఫ్ అందచేతలో ఏమైనా సందేశాలు ఉంటే అదాలాత్ లలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ పత్రాలు, సాధారణ భవిష్య నిధి పత్రాలు అందిన వెంటనే అట్టి పత్రాలను పరిశీలించిన పిదప మంజూరు ఉత్తర్వులు అందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్,జి పి.ఫ్ ఫైనల్ విత్ డ్రాయల్ ఉత్తర్వులు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టమని ఆమె పేర్కొన్నారు. పెన్షన్, జి.పి.ఎఫ్ అదాలత్ లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇది వరకు రంగా రెడ్డి, హైద్రాబాద్ జిల్లాల్లో పెన్షన్, జి.పి.ఫ్.అదాలత్ లు నిర్వహించినట్లు తెలిపారు. జి.పి.ఫ్.అదాలత్ ద్వారా పదవి విరమణ పొందిన ఉద్యోగుల పలు సమస్యలు, సందేహాలు ఏమైనా ఉంటే తెలపాలని సూచించారు. లిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూలి పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు, పదవి విరమణ చేసిన రోజున ఉద్యోగులకు పెన్షన్ ఉత్తర్వులు అందేలా చూడాలని అన్నారు.ఉద్యోగ బాధ్యత లతో పాటు ఆర్థిక నిర్వహణ కూడా ముఖ్యమని కలెక్టర్ అన్నారు.




అదేవిధంగా పెన్షన్ అదాలత్ ఏర్పాటు చేసి పెన్షన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలోని శాఖాధికారులు ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వారి యొక్క పెన్షన్ పత్రాలు, జిపిఎఫ్ ఫైనల్ పత్రాలు సత్వరమే క్రమ మార్గంలో ఏజీకి పంపించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్నటువంటి పెన్షన్ సమస్యలను పెన్షన్ అదాలత్ లో పరిష్కరించుకోవాలనిసూచించారు.116 ప్రభుత్వ శాఖల నుండి అధికారులు, 50 మంది పెన్షనర్ లు,28 మంది చందా దారులు , పెన్షనర్ ఆసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో కలిసి 20 మంది కి పెన్షన్ మంజూరు పత్రాలు,16 జిపిఎఫ్ ఆథ రైజేషన్ ప్రొసీడింగ్స్ లను పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందజేశారు.10 పెండింగ్ పెన్షన్ కేసులను పరిష్కరించారు. పెన్షన్,జి. పి.ఫ్,అకౌంట్ సంబంధిత సమస్యలపై వర్క్ షాప్ నిర్వహణ ఉదయం పెన్షన్ అదాలత్ తర్వాత మధ్యాహ్నం పెన్షన్, జి.పి.ఎఫ్ ,అకౌంట్ సంబంధిత సమస్యలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పెన్షన్ మంజూరు అధికారులు, పెన్షన్ జారీ, పంపిణీ అధికారులకు మార్గదర్శకాలు వివరించి అవగాహన కలిగించారు. అకౌంట్ సంబంధిత సమస్యలు చేసే తప్పుల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ వి ఎల్ సి) నరేష్ కుమార్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్(ఎన్ టైటిల్ మెంట్స్) అభయ్ అనిల్ సోనార్కర్, వనపర్తి అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ యాదయ్య, గద్వాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నర్సింగ రావు, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న గ్రామ పాలన అధికారుల పరీక్ష



**మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్ష ఈ నెల 27 న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా పరీక్షను ఈ నెల 27 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించే పరీక్షకు 99 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారుల రెండవ దఫా నిర్వహించే పరీక్ష రాసే అభ్యర్థులు పాస్‌పోర్ట్ ఫోటోను నిర్ణీత స్థలంలో అతికించాలని, లేకుంటే, హాల్ టికెట్ అంగీకరించబడదని, పరీక్ష ప్రవేశం కు నిరాకరించడం జరుగుతుందని తెలిపారు. హాల్ టికెట్‌ను పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద, పరీక్షా హాలులో కూడా చూపించాలని, లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడరని స్పష్టం చేశారు అంతేకాకుండా అభ్యర్థి నామినల్ రోల్స్‌లో అతికించడానికి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్‌లను తమ వెంట తీసుకురావద్దని, చేతి గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు. లాగ్ టేబుళ్లు. పర్సులు. నోట్స్, చార్టులు, పేపర్లు లేదా రికార్డింగ్ పరికరాలు పరీక్ష కేంద్రం లోపలకి తీసుకు రావడానికి అనుమతి లేదని, అభ్యర్థులు, ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగులు / జోలాస్ / పౌచ్‌లు మొదలైన వాటిని తీసుకుని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ వంటి సౌకర్యం పరీక్షా కేంద్రంలో అందుబాటులో లేదని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి. సి కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీలలో హాజరు శాతంలో చర్యలు తీసుకోవాలని, పిల్లల బరువును ఎప్పటికప్పుడు గుర్తించాలని సూచించారు. అంతేకాకుండా వర్షాకాలం నందు ప్రబలే అంటువ్యాధులను రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఎం.పి.డి. ఓ , మున్సిపల్ కమిషనర్లతో సమన్వయంతో విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల చుట్టుప్రక్కల పరిశుభ్రత గా ఉండేలా నిర్వహించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా మహిళా,శిశు,వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా బేగం, సి.డి.పి.ఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి





ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

జడ్చర్ల మున్సిపాలిటీ లో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు పరిశీలించిన కలెక్టర్

**మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** డెంగ్యూ,మలేరియా, విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జడ్చర్ల పట్టణం లోనీ 3 వార్డ్ గౌరీ శంకర్ కాలనీ,14 వ వార్డ్ నాగర్ కర్నూల్ రోడ్డు, 6 వ వార్డులలో పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు మున్సిపల్ సిబ్బంది డ్రై డే కార్యక్రమాలు కలెక్టర్ స్థానిక ప్రజలను, మున్సిపల్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. డ్రై డే సందర్భంగా 3 వ వార్డ్ గౌరీ శంకర్ కాలనీలో పర్యటించి మున్సిపల్ అర్.పి.లు, ఆశా, వార్డ్ అధికారులు పట్టణం లో ప్రజలకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు తెలుసుకున్నారు.పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్ లలో నీరు నిలవ వుండకుండా తొలగించాలన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. కేవలం పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిల్వ వుంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారు. ఖాళీ ప్లాట్ లలో చెత్త చెదారం లేకుండా సంబంధిత ప్లాట్ యజమానికి నోటీస్ జారీ చేయాలని అన్నారు. నాగర్ కర్నూల్ రోడ్డు 14 వ వార్డ్ లో షాపుల ముందు వర్షా కాలంలో వరద నీరు రోడ్డు పైకి వస్తున్నట్లు కాలనీ వాసులు తెలుపగా వరద నీరు నిలిచి రోడ్డు పైకి రాకుండా డ్రైనేజీ ద్వారా వెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఆరవ వార్డ్ కు వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇంటికి ఎంత ఖర్చు అవుతుంది. ఎన్ని రోజులలో నిర్మాణం పూర్తి అవుతుందని అడిగారు బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆరవ వార్డ్ లో డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇంటి పక్కన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నిరుపయోగంలో ఉన్న పాత బస్ స్టాండ్ లో చెత్త, చెదారం, పిచ్చి పొదలు వలన దుర్వాసన వస్తున్నట్లు పరిసర ప్రజలు తెలిపారు. పాత బస్ స్టాండ్ లో వ్యర్థాలు,చెత్త తొలగించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు జడ్చర్ల లో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి( ఏరియా ఆసుపత్రి ) ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆస్పత్రి పక్కన నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించి నిర్మాణ ప్రగతి ని తెలుసుకున్నారు. ఆసుపత్రికి వెళ్లి ఓ పి,ఇన్ పేషంట్ ల నమోదు తెలుసుకున్నారు జ్వర కేసుల గురించి ఆరా తీశారు వారికి ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు.పాత ఆసుపత్రి నుండి మార్చురీ ని కొత్త ఆసుపత్రి కి షిఫ్ట్ చేయాలని సూచించారు. ఆసుపత్రికి అవసరమైన సూచించారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ను తనిఖీ చేసిన కలెక్టర్ జడ్చర్ల మండలం బాదేపల్లి గ్రామంలో అగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 గోదాం ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాం లో ఎరువుల నిల్వ స్టాక్ ను తనిఖీ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 లో 275 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు స్టాక్ వస్తూ ఉంటుందని తెలిపారు అక్కడికి వచ్చిన రైతు తో కలెక్టర్ మాట్లాడి ఎన్ని ఎకరాలలో పంట సాగు చేస్తున్నారు అని అడిగారు. రెండు ఎకరాల పొలం ఉందని, రెండు బస్తాలు ఎరువులు తీసుకున్నట్లు తెలిపారు. రైతులకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు, భూమి వివరములు తనిఖీ చేశారు పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ దాచంద్ర కళ, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

# యువత ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలి

-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జులై 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలోని శుభం డిజిటల్ ఈ – సేవ మరియు సి.ఎస్.సి కామన్ సర్వీసెస్ సెంటర్ ను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రారంభించి యువతను నైపుణ్యాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ సమాజానికి యువ వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ఉద్యోగమే ఆధారం కాదని నైపుణ్యత కలిగి ఉంటే ఏ రంగంలో అయినా రాణించవచ్చని,నేటి డిజిటల్ యుగంలో ఏఐ చార్జ్ జిపిటి లాంటి క్రియేటివిటీ సాధారణ మానవుడి క్రియేటివిటీ తప్ప మరొకటి కాదని ఇలాంటి క్రియేటివిటీ ప్రపంచ అభివృద్ధి లో భాగంగా దేశ నవ నిర్మాణమే లక్ష్యంగా నేటి యువత నిరంతరంగా అన్వేషణలు జరగాలని అందుకు ప్రభుత్వ ప్రోత్సాహం,అండగా తోడుగా ఉంటుందని అన్నారు.ఉద్యోగ సాధనలో భాగంగా తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుంటూ నవ సమాజాన్ని మేల్కొల్పిన వారవుతారని అన్నారు.

## అంతర్ రాష్ట్ర వంతెన నిర్మాణానికి కృషి చేయాలి



ఎంపీ మల్లు రవికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట జూలై 25 ( ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండల సమీపంలోని కృష్ణా నది వద్ద అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణానికి సహకరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎంపీ మల్లు రవికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన ప్రవహిస్తున్న కృష్ణానది పై వంతెన నిర్మిస్తే, రెండు రాష్ట్రాల ప్రజలకు ఎంతో సౌకర్యం కలగడంతో పాటు ఈ వంతెన నిర్మాణం ద్వారా ఏపీ నుంచి రాయచూర్ కర్ణాటక ప్రాంతాలకు సుమారుగా 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎంపీ మల్లు రవికి వివరించారు. అదేవిధంగా ఏపీలోని మాచర్ల నుంచి అచ్చంపేటకు రావాలంటే 379 కిలోమీటర్లు అవుతుందని, ఈ బ్రిడ్జ్ నిర్మాణం చేపడితే దాదాపు 80 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో రూప్ వేణు నిర్మిస్తే నల్లమల్ల ప్రాంతం లో మరో టూరిజం స్పాట్ గా ఉమామహేశ్వర దేవస్థానం నిలుస్తుందని ఆయన తెలిపారు. ఎంపీ మల్లు రవి జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వానికి అంతర్ రాష్ట్ర వంతెనతో పాటు ఉమామహేశ్వర క్షేత్రంలో రూప్ వేలు నిర్వహించే విధంగా మాట్లాడుతానని ఎంపీ మల్లు రవి సానుకూలంగా స్పందించారని వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



-గ్రామ ప్రజలకు అండగా ఉంటా

-అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు

-జండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జులై 25 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నిధులతో నిర్మించిన ప్రయాణీకుల ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజా ప్రభుత్వం లో మహిళకు సౌకర్యం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణించారని అన్నారు.గుడిపల్లి గ్రామ అభివృద్ధికి మీ ఎమ్మెల్యే గా కృషి చేస్తానని,నూతనంగా గుడి నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని అన్నారు. అదేవిదంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానన్నారు. -బి ఆర్.ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు :- గ్రామానికి చెందిన అనేక మంది బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రాజేష్ రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు.ప్రజల బలోపేతమవుతుందని గ్రామాభివృద్ధికి ఇది కొత్త దిశగా మారుతుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు.గ్రామానికి గాని గ్రామ ప్రజలకు గాని ఎలాంటి అవసరం ఉన్నా మీ ఎమ్మెల్యేగా నేనున్నానని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మండల్ మాజీ ప్రెసిడెంట్ కోటయ్య, రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లయ్య గ్రామ అధ్యక్షుడు మల్లయ్య గారు,గ్రామ నాయకులు చిదిరె నరేష్, అశోక్ రెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయ దుందుభి మోగిస్తుంది






**–బిజెబి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థాగత ఎన్నికల్లో శంఖారావం పూరించడానికి రేపు నారాయణపేట జిల్లాకు వస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఘన స్వాగతం పలికేందుకు మఖ్తల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లాలని బిజెబి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సంగంబండ గ్రామంలో మక్తల్ మండలం రూరల్ బీజేపీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో నారాయణపేట మఖ్తల్ నియోజకవర్గాల నుండి బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మ కు ఏ మెజారిటీ ఇచ్చారో రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో అదే మెజారిటీ ఇచ్చే విధంగా బిజెపి శ్రేణులు, కార్యకర్తలు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి మొదలు కొని జెడ్పీటీసీ వరకు ప్రతి కార్యకర్తలు కార్యోముకులై విజయ దుందుభి మోగించేందుకు ముందుకు రావాలన్నారు. భారత ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధిని యావత్ ప్రపంచం కొనియాడుతుంటే నరేంద్రమోడీని విమర్శించే వారిని సూటిగా ప్రశ్నిస్తున్నాం జీఎస్టీ, సీఎస్టీ రాయితీ ద్వారా పదకొండు లక్షల యాభై వేల కోట్ల రూపాయల నిధులు తెలంగాణకు వచ్చాయి. గ్రామపంచాయితికి వచ్చే హైమాక్స్ లైట్లు సీసీ రోడ్లతో పాటు మెజార్టీ నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తున్నాయి. నిధులు మేమిస్తాం పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం సాంకేతికాలు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. గత సంవత్సరం కాలంగా రావలసి ఉంది ఆ నిధులు పక్కదారి పట్టించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ లేక వీధి దీపాలు లేక గ్రామాలు అస్తవ్యస్థంగా మారాయి. సంవత్సర కాలంలో ఎంతోమంది కేంద్ర మంత్రులను వొప్పించి మహబూబ్ నగర్ కు మన ఎంపీ అరుణమ్మ ఐదు వందల తొంబై కోట్ల నిధులు మంజూరు చేయించింది. మక్తల్, ఆత్మకూరు, అమరచింత కు జల్ జీవన్ 2.0 పథకం ద్వారా నలభై ఐదు కోట్లు తీసుకువచ్చింది. పార్లమెంటు అభివృద్దే ధ్యేయంగా డీకే. అరుణ ముందుకు వెళు తున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలో ఏ ఒక్క గ్యారెంటీ పూర్తి చేయలేదు,కేవలం బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందించి,మహిళలకు ఇ బ్బందులు పెట్టారు బస్సుల అ క్యపెస్సి పెంచకుండా నిర్లక్షం చేశారు. కల్లు గీత కార్మికులు చేనేత కార్మికులకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి అన్ని హామీలు తుంగలో ఖజానా ఖాళీ అయ్యిందని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పథకాలు తుంగలో తొక్కి తెలంగాణ పరువు తీస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడూ ఎన్నికల్లో కు పోయిన ఎక్కడ ఓటమి పాలు చెంది కాంగ్రెస్ పార్టీ భూస్థాపితమవుతుందని సంవత్సర కాలంగా స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తున్నారు. రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస, కాంగ్రెస్ ఇద్దరు కూడా తోడు దొంగలుగా చూస్తున్నారని గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ తో పాటు పాల్పడ్డ అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోకుండా ఎందుకు చోద్యం చూస్తున్నది ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ వారు చేతులు ముడుచుకొని పోతే బీజేపీ కార్యకర్తల చేతిలో చావు దెబ్బ తప్పదు అని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి ఇండిపెండెంట్ గా మక్తల్ నియోజకవర్గంలో ఏడు మండలాల్లో మెజార్టీ ఎంపీటీసీలు సర్పంచులు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజులో మక్తల్ నియోజకవర్గని రోల్ మెడల్ గా రాష్ట్రంలోనే అధిక సీట్లు సాధించి డీకే.అరుణమ్మ కు కానుకగా ఇస్తాం అని ఆయన తెలిపారు. ఇట్టి మీడియా సమావేశంలో మాగనూర్,కృష్ణ,ఉట్కూర్,నర్వ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,చంద్రశేఖర్ గౌడ్,అజిత్ రెడ్డి,కాచువార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నరసింహ రెడ్డి,మాగనూర్ కౌన్సిల్ సభ్యులు మల్లేష్,జయానంద్ రెడ్డి,రాఘవేందర్, తిమ్మప్ప,సత్యం,సురేష్ ,యాదవ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళాభ్యుదయానికి పెద్దపీట

**–ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : జులై 25 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మహిళాభ్యుదయానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి సదస్సుకు డిఎం యాదయ్య అధ్యక్షత వహించగా పలువురు మహిళలు విద్యార్థులు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారో పెయింటింగ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బాధ్యతలు చేపట్టిన వెంటనే మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు 6,680 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. వంటింటికే పరిమితమైన మహిళలు ఈ పథకం ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లి చిరు వ్యాపారం చేసుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని, మహిళలను కోటీశ్వరులు చేసేందుకు పెట్రోల్ పంపులు నిర్వాణతో పాటు బస్సులను కొనుగోలు చేసేందుకు రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బలోపేతం కావడంతో పాటు మహిళలు కూడా ఆర్థికంగా ప్రయోజకులుగా మారుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బందితోపాటు, నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దొంగతనాలను అరికట్టెందుకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

–కెమెరాలను 360 డిగ్రీస్ లో ఏర్పాటు చేయాలి

–సీసీ కెమెరాలలో అలారం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలి

–ఏటీఎంలను తరచుగా గమనిస్తూ ఉండాలి

–ఏటీఎం ల సీసీ కెమెరాలలో అల్లారం ఆక్టివేట్ చేసి ఉండాలి

–జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ : 25 జులై ప్రజా జ్యోతి** దొంగతనాలను అరికట్టెందుకు సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు కొల్లాపూర్, పెంట్లవెల్లిలో గోల్డ్ షాప్ యజమానులు,ఫైనాన్స్ కార్పొరేషన్ యజమానులు,వివిధ బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లతో నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోజురోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నందున మీ యొక్క దుకాణాలు,ఫైనాన్స్ ఆఫీసులకు,బ్యాంకులలో 360 డిగ్రీస్ లో కవర్చేసే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు రెండు విధాలుగా ఎన్విఆర్ తో పాటు క్లౌడ్ లో కూడా రికార్డు అయ్యే విధంగా చూసుకోవాలని,మీరు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు అలారం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి దొంగతనాలనైనా మనము ఆపగలిగే శక్తి ఉంటుందని అందరికీ దిశా నిర్దేశం చేసారు.అదేవిదంగా ఆఫీసులలో పనిచేసే వారి మీద కూడా నిఘా ఉంచాలని వారి యొక్క క్యారెక్టర్స్ తెలిసి ఉండాలని వాళ్ళని తరచుగా గమనిస్తూ ఉండాలని,షాపులలో, బ్యాంకులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేటప్పుడు ముందు భాగంలో ఉన్న రోడ్డు లెఫ్ట్ రైట్ కవర్ అయ్యే విధంగా రెండు కెమెరాలు ఏర్పాటు చేసి వివిధ దొంగతనాలలో సహాయపడే విధంగా పోలీసు వారికి సహకరించాలన్నారు.మేము కూడా రోజు ఒక డిఎస్పి,ముగ్గురు ఎస్ఐలతో రోజు నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ఎలాంటి అవాంఛీ సంఘటనలుజరగకుండా చర్యలు సుకుంటామని జిల్లా ప్రజలు ప్రశాంతంగా ఉండే విధంగా విధులు నిర్వహిస్తామన్నారు.

## సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రదీప్ గౌడ్..



**దేవరకద్ర జులై 25 ప్రజా జ్యోతి** న్యూఢిల్లీలోని తల్కాటోర స్టేడియంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన న్యాయ్ సమ్మేళనం ఓబిసి నేతల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు దేవరకద్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. తదుపరి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు అందరు కలిసి గ్రూప్ ఫోటో దిగారు. బిసి రిజర్వేషన్ అయ్యేవరకు అందరం కలిసికట్టుగా పోరాటాలు చేయాలని ఆయన కోరారు.